# 'ప్రేమించి పెళ్లిచేసుకో'

కర్రి నాగేశ్వరరావు



"భగవంతుడు కరుణించి యీ ఉద్యోగమైనా దక్కేలా చేస్తే బావుణ్ణు."

"అద్భాన్నలూ, అమ్యామ్యాల్లాంటి వేమీ లేకుండా అంతా న్యాయంగా జరిగితే అలాగే కావచ్చుగా!" అc. అది సరే. నేను యింటికి

చీకాకుగా వున్న అతని మనసుకు కాస్త విశ్రా(ప్రశా)ంతి అవసరమనిపించింది.

ప్రొద్దుటినుంచి ఎండలో తిరిగిన కారణంగా అతని ముఖం పీక్కుపోయినట్లుగా వుంది. లోతుకుపోయిన అతడికళ్ళల్లో విసుగూ, విచారమూ

యుతై, సుశీలా ఘంటసాలలవి పాటలతో ఎంతో గొప్పగా చెప్పుకుంటూ, వారిద్దరిని ఘనంగా మెచ్చుకుంటున్నారు ముగ్గురు పాట (అ)ప్రియులు.

కృష్ణ నెమ్మదిగా ఇంకా ముందుకు నడిచాడు.

అక్కడ ... ఒక సిమెంటు బెంచీమీద నలుగురు యువకులు కూర్చుని వున్నారు. వారిలో వైట్ ఫాంటూ, పువ్వుల షర్టు వేసుకున్న అబ్బాయి మిగతాముగ్గురితో ఏమిటేమిటో చెబుతూ అదే పనిగా తెగమాటలాడుతున్నాడు. అతడిని చూస్తే సుధాకర్ జ్ఞాపకాని కొచ్చాడు కృష్ణకి. సుధాకర్ కూడా యింతే ఎప్పుడూ యేదో వాగుతూనే వుంటాడు...

రేడియోలో పాట మారింది. "ఓచిన్నదానా!" అంటూ యస్.పి.బాలసుబ్రహ్మణ్యంకంఠంనుంచి హుషారుగా పరుగెడుతోంది.

"యస్పీపాటరేయ్. గోల చేయకండి గోల్చెయ్యకండి"... అంటూ మిగతా ముగ్గురినీ హెచ్చరించి. తానుకూడా నోరు కట్టేసుకుని, మౌనంగా ఆ పాటవింటూ, దానికి లయగా చిటికెలేస్తూ ఆ పాటలో లీనమైపోయాడు వైట్ ఫాంటూ గళ్ళషర్టబ్బాయి....

కృష్ణ పార్కులో ఒక మూలకు వెళ్ళి జనం ఎక్కువగా లేనిచోట గడ్డిలో చతికిల బడ్డాడు. నెమ్మదిగా సాయం సమయం కావడంచేత పార్కు రకరకాల మనుషులతో నిండి, అప్పుడే వికసించి హాయిగా నవ్వుతున్న గులాబీలా కళకళలాడుతోంది.

ఉద్యోగం కోసం తిరిగి తిరిగి బాగా డస్సిపోయి వచ్చిన కృష్ణకి "దేశంకూడా యీ పార్కులా కళకళలాడుతూ, హాయిగా ఎప్పటికి కనబడుతుందో!" అనిపించింది. అయినా ఆ చక్కని వాతావరణం కూడా అతనికి కొద్దిపాటి విశ్రాంతిని ప్రసాదించ లేకపోతోంది.

అతని మనస్సు రకరకాల ఆలోచనల్తో సతమతమై పోతోంది.

"యింక యీ జన్మలో - నాకు వుద్యోగం దొరకదు" - అనుకున్నాడు - వైరాగ్యం నిండిన హృదయంతో".

"మరి!...నా!...!! గా మాటకేం, లక్ష్మి.. నన్నే తనసర్వస్వమని నమ్ముకున్న నా...లక్ష్మి.! నాకోసం - తనవాళ్ళ నందర్నీ విడచి, నాతో వచ్చిన. ల...క్ష్మి?. నా...ల...క్ష్మి..." - బాధగా నిట్టూర్చి కణతలు నొక్కుకున్నాడు కృష్ణ.

ప్చ్! అసలు తమ పెళ్ళికి తన తండ్రి అంగీక

గీమూ!—, వరకట్నం నెమ్మదిగా తరువాత రాబట్టుకుంటామనుకో

'మరి ఆ అమ్మాయిది మన కులం కాదంటున్నావ్. మన కులంకాని పిల్లని పెళ్ళిచేసుకుంటావా! నీకేమన్నా మతిపోయిందేమిట్రా!" కృష్ణ చెప్పింది విని, ఆశ్చర్యపడి అన్నాడు నాగభూషణం.

కులం, గోత్రం, మతం - యివన్నీ మనం సృష్టించుకున్నవేనని, అసలు కుల మత విభేదాలు చూపటం చాలా తప్పు అనీ, యింకా చాలవిధాలుగా చెప్పాడు కృష్ణ. తన పెళ్ళి 'వరకట్నం' లేకుండానే జరగాలని తాను నిశ్చయించుకున్నట్లు కూడా చెప్పాడు. నాగభూషణానికి కృష్ణ మాటలు వింతగా వినిపించాయి - "మనకి దగ్గరబంధువూ డబ్బున్నవాడూ అయిన లక్ష్మీపతి ఒంగోలు బొమ్మలాంటి అందాలబొమ్మనిచ్చి మనం కోరినకట్నం యిస్తానంటూంటే - ప్రేమా, గీమా, అంటూ ఎవరో కులం, ధనంలేని పిల్లని చేసుకుంటానంటావ్. యిదేం పోయేకాలం బుద్ధిరా నీకు." - అని కసిరాడు గట్టిగా. అయినా తాను చెప్పిందేమీ కృష్ణ చెవికి సోకలేదని అతడి ముఖంలోని భావాన్నిబట్టి గమనించి నాగభూషణానికి చిర్రెత్తుకొచ్చింది. కృష్ణ వంక ఆశ్చర్యంగా కోపంగా చూసాడు.

"ఏమండీ ... పోనీ .." కృష్ణతల్లి అంటూ నెమ్మదిగా అడగబోయి ప్రయత్నించబోయింది కాంతమ్మగారు. దాంతో నాగభూషణం కోపం ఆకాశాన్నంటేసుకుంది. ఆ కోపంతోనే "కాంతం నీకేం తెలవదు. నువ్వు నోర్మూసుకుని లోపలికెళ్ళి ఉండు." అని గద్దించాడు. ఆమె ముద, నాగభూషణానికి కోపం వస్తే ఆ క్షణంలో అతను మనిషి కాదని ఆ యింట్లో అందరికీ తెలుసు. అందుకే కాంతమ్మగారు మళ్ళీ మాట్లాడకుండా నెమ్మదిగా జారుకున్నారు వంటింట్లోకి.

నాగభూషణం కోపం చల్లారలేదు - "కృష్ణా! బాగా ఆలోచించుకో. నువ్వు చెప్పే యీ కులం లేని పెళ్ళి కట్నం లేని పెళ్ళిళ్లంటావ్ జరిగేది సినిమాల్లోనూ, కథల్లోనే కాని నిజ జీవితంలో కాదు. పెళ్ళంటే మాటలు కాదు. నేను లక్ష్మీపతితో పెళ్ళి విషయాలన్నీ మాట్లాడి సంబంధం ఖాయంచేసి వస్తాను. నీ మనసు మార్చుకో."- అంటూ కండువా భుజాన వేసుకుని చరచరా బయటకు వెళ్ళిపోయాడు కృష్ణ చెప్పేదేమీ యింక వినిపించుకోకుండా.

కృష్ణ యీ విషయంలో తన తండ్రిని ఒప్పించటానికి శతవిధాలా ప్రయత్నించాడు కాని [illegible]

మైనా తమకి యిష్టమయిన యీ పని చేయటానికి వెనుకాడకుండా తను వాళ్ళతోబాటుగా తమ ప్రదేశాన్ని కూడా వదలి, యింతటి సుదూర ప్రాంతానికి చేరుకున్నారు. రిజిష్టర్ వివాహం చేసుకొని పవిత్రమైన ప్రేమకు చిహ్నాలుగా నిలచి, అనురాగమైన, ఆదర్శవంతమైన దాంపత్యం ఏర్పరచుకున్నారు.

అక్కడకు చేరిన మొదట్లో కృష్ణ ఒక ప్రయివేట్ కంపెనీలో వుద్యోగం సంపాదించాడు. ఆ జీతంతో లక్ష్మి, తను. సంసార యాత్ర సుఖంగా సాగిస్తూ వచ్చారు. వున్నంతలోనే సర్దుబాటు చేసుకుంటూ, ఒకరి సాన్నిధ్యంలో మరొకరు పరిపూర్ణమైన సంతృప్తిని పొందుతూ కాలాన్ని హాయిగా గడుపుతూ వచ్చారు.

కాని "కాలమంతా ఒకేవిధంగాఅనుకూలించ" దన్నట్లుగా జరిగింది వాళ్ళకి. కృష్ణ పనిచేసిన కంపెనీ ఏదో కారణంచేత తీసివేయటంవల్ల అతను నిరుద్యోగి అయ్యాడు.

తరవాత - మరికొన్ని ప్రయివేట్ సంస్థలలో దొరికిన పనులు చేస్తూ వచ్చాడు కృష్ణ. కానీ అవి కూడా రాను రాను కరువయాయి. అప్పటి నుంచీ కృష్ణ దర్శించని ఆఫీసంటూ లేదు. అతను అతి వినయంగా ఆఫీసర్లముందు చేతులునలుపుకుంటూ నిలబడని క్షణంలేదు. కానీ...అతనికి వుద్యోగం మాత్రం దొరకలేదు. ఈ నిరుద్యోగ మహా కాలంలో అతనెక్కడికి వెళ్ళినా "నో వేకెన్సీ" లే సాక్షాత్కరించేవి తన పాలిటి భూతాల్లా. అతనెంత చదివినా, ఎన్ని క్వాలిఫికేషన్లు పొందినా - వుద్యోగాలు అమ్మబడే యీ రోజుల్లో కృష్ణకి వుద్యోగం రావటం ... పూర్తిగా 'కల్ల' అనే అనిపించింది. అయినా అతను తన ప్రయత్నం తాను చేస్తూనే వున్నాడు. వీలున్న ప్రతి పోస్టుకీ అప్లై చేశాడు. ఉద్యోగాన్ని వెతుక్కుంటూ ఎండల్లో తిరిగాడు, వానల్లో తడిచాడు. తన శక్తికి మించిన సహనంతో ప్రయత్నించాడు. కానీ ..ఫలితం మాత్రం శూన్యం. పరిస్థితులు మారాయి.

రోజులు భారంగా నడుస్తున్నాయి.

'లక్ష్మిని పువ్వుల్లోపెట్టి కాపాడుకోవాలి' అని ఎన్నెన్నో తీయతీయని వూహాసౌధాలు నిర్మించుకున్న కృష్ణ మనస్సు 'లక్ష్మికి అన్యాయం చేస్తున్నా' ననిపించి, విలవిలలాడింది బాధతో.

'భగవాన్! ఏమిటి నా పరీక్ష!'

ఆలోచిస్తుంటే అతని మస్తిష్కం వేడెక్కిపోతోంది.

బాధతో... బరువెక్కిన హృదయంతో తల [illegible]

"ఛ!ఛ! నీ పద్ధతి నాకేం నచ్చలేదురా. ఒకవిధంగా నిన్ను చూస్తుంటే నాకు జాలేస్తుంది కూడా" అని సుధాకర్ తన జేబులోంచి సిగరెట్టుపెట్టె తీసుకొని, కృష్ణకు మరొకటి అందించాడు.

"ఏం చెయ్యమంటావురా! నాకంతా అయోమయమయిపోతోంది. వుద్యోగం చూస్తే కనుచూపు మేరలో ఎక్కడా కనిపించటంలేదు. యింట్లో చూస్తే—" ఆ పైన కృష్ణకి మాటలు రాలేదు.

సుధాకర్ గట్టిగా సిగరెట్టుదమ్ములాగి పొగను గాలిలోకి వదిలాడు.

"రేయ్, కృష్ణా!- నువ్వు నన్ను అపార్థం చేసుకో, లేక మరోవిధంగా భావించుకో. ఎలాగయినా నేను బాధపడను. కాని, నేను చెప్పేది మాత్రం పూర్తిగా విను. నన్ను అర్థం చేసుకో. నీ మేలుకోరే ఒకమంచి మిత్రుడిగా - నీకిదివరకు కొన్ని వందలసార్లు చెప్పాను. యిప్పుడు చివరిసారిగా చెబుతున్నా - వింటే - విను, లేకపోతే నీ కర్మ. ఒక్కొక్క మగవాడు ఎంతటి ప్రయోజకుడైనా, వాడు కట్టుకున్న భార్యమూలంగా వాడి ప్రయోజకత్వమంతా అడుగంటిపోతుంది.

ఒకో "రకం' స్త్రీని పెళ్ళాడిన మగాడు చాలా కష్టాలకు బానిస అయిపోతాడు - వెనక నీలాగే "రావు" అనే ఒక ప్రాణస్నేహితుడుండేవాడు నాకు. మొదట్లో రాజాలాగా జల్సాగా ఏ లోటూ లేకుండా వుండేవాడు. తరవాత కొన్నాళ్ళకి వాడికి పెళ్ళయింది. అదుగో అప్పట్నుంచే ప్రారంభమైనై వాడికి కష్టాలు. వాడు చేసుకున్న భార్య 'జాతకం' ఎలాంటిదోగాని, పాపం, రామంగాడు అనేక బాధలకు గురి అయిపోయాడు. తరవాత ఎవరో ఒక పుణ్యాత్ముడు సూచించిన ప్రకారం రామం తన భార్యకి విడాకులిచ్చేసాడు. ఇంక చెప్పేదేముందీ, దాంతో రామం కష్టాలన్నీ పటాపంచలైపోయాయి. యిప్పుడు మళ్ళీ వాడు రాజాలాగా జల్సాగా ఖుషీగా తిరుగుతున్నాడు..."

సుధాకర్ డబ్బాలా వాగుతూ చెప్పుకుంటూ పోతున్నాడు. కృష్ణ మెదడులో రకరకాల ఆలోచనలు ఈగల్లా ముసురుకుని గిరగిర్లు పెడుతున్నాయి. ఎటూ తేల్చుకోలేని స్థితిలో బుర్ర గిర్రున తిరిగిపోతోంది. మెదడు మొద్దుబారిపోతోంది. చాలసేపు ఆలోచనలతో సతమతమై చివరకు ఏదో నిర్ణయాన్ని స్థిరపరచుకొన్నట్టుగా - మంత్ర ముగ్ధుడిలా లేచి నిలబడ్డాడు. చేతితో ఎర్రగా కాలుతున్న సిగరెట్టును కసిగా నేలకేసి కొట్టాడు.

"సారీ! ఏమనుకోకురా సుధా! పనుంది. [illegible]

తంతర లేకుండా పని జేస్తున్నాయి. అయినా కృష్ణకు చీకట్లో నడుస్తున్నట్లే వుంది. ఒకటే ఆలోచన, అదే ఆలోచన, అదే నిర్ణయం. అదే ఆలోచిస్తూ నడుస్తున్నాడు. కృష్ణ జోరుగా నడుస్తూంటే అడుగులు తడబడుతున్నాయి, అడుగులు తడబడుతూంటే జోరుగా నడుస్తున్నాడు.

సెంటర్‌కి వచ్చాడు. నాలుగు రోడ్లూ కలిసిన ఆ జంక్షన్ విద్యుద్దీపాల కాంతితో ప్రకాశిస్తూ పట్టపగలుగా తేజోవంతంగా వుంది. అక్కడ కూడా 'కటిక చీకటి'గానే తోచింది కృష్ణకి. చీకటి. కన్నుపొడుచుకున్నా కానరాని చీకటి. తన జీవితమే కాటుక లాంటి నల్లని చీకటి. అంధకారం. ఈ కటిక చీకటిలోంచి తను బయట పడాలి. యీ కాటుక చీకటిలో మ్రగ్గుతున్న తన జీవితాన్ని తిరిగి వెన్నెల వెలుగులోనికి తెచ్చుకోవాలి.

సెంటర్ దాటాడు. అలవాటు ప్రకారం అతని కాళ్ళు ఒక మట్టిరోడ్డును పట్టుకున్నాయి. గబగబా నడుస్తున్నాడు అడుగులు తడబడుతున్నాయి. మనసులో రవంత 'జాలి' లాంటి దేదో తలెత్తబోయింది. కానీ అతను చేసుకున్న దృఢ నిశ్చయం" దానిని త్రొక్కి పెట్టింది గబగబా నడుస్తున్నాడు. అడుగులు తడబడు తున్నాయి... గబగబా నడుస్తున్నాడు.

కృష్ణరాకకోసం వీధి అరుగుమీద నిలబడి చూస్తోంది లక్ష్మి. బయటి నుండి విసురుగా వచ్చి అంతకంటే విసురుగా లోపలికెళ్ళాడు కృష్ణ. ఎప్పుడూ నవ్వుతూ నవ్వించే కృష్ణ - ఎంతగా శ్రమపడినా యింటికొచ్చేసరికి నవ్వుముఖంతో వుండే కృష్ణ యిప్పుడు అంతముభావంగా, విసురుగా రావడం లక్ష్మికి వింతగా కనిపించింది. అతని వెనకాలే హాలులోనికి నడిచింది. కృష్ణ గదిలోనికెళ్ళాడు. లక్ష్మికేదో అనుమానంగా వుంది. హాలులోనే నిలబడివుంది. చాలాసేపు గడచిన తరవాత గదిలోంచి హాలులోనికి వచ్చాడుకృష్ణ, అతనిచేతిలో ఏదో రాయబడి వున్న కాగితమూ, పెన్నూ వున్నాయి. ముఖంలో నవ్వులేదు. హాలు మౌనంతో నిండివుంది. లక్ష్మికి ఎందుకనో ఆ

# ప్రభుభక్తి

— ఆచార్య తిరుమల

నా గుండెలమీద కూర్చుని
నలుగురూ చూసేవరకు
అరుణోదయంలో అరమోడ్పు కళ్ళతో
జపం చెయ్యి!
నాకు కర్తవ్యాన్ని ఉపదేశించి
ఎడారులు దాటించి ఎండుటాకులు తినిపించి
నువ్వు హృదయేశ్వరితో
కాలం ఊపిరితిత్తుల్లో కతులుగుచ్చి
నా కావ్యసుమ శయ్యలమీద విశ్రాంతి తీసుకో!
నా బాధా రుధిరంలో
నీ స్వార్థపు మంచుగడ్డ కరిగించి
చిత్తుగా తాగి మత్తుగా ఊగు!
నా ఆకటి ప్రేవులు శ్రుతిచేసి
ప్రణయగీతాలు పాడుకో!
నా నిర్వేద మహోదధిని మధించి
ప్రగతి సుధని అందుకో
చీకటికొండకి నన్ను కాపుంచి
చుక్కలవరకు విహరించు'
నన్నే ఏ దీపమైనా నిన్ను
'ఇదేమి'టని అడిగితే
మౌనంగా నా నోటనే పలికించు
'ప్రభుభక్తి' - అని

వాన ప్రారంభం కాబోతుంది.

కృష్ణ తన చేతిలో పెట్టిన కాగితాన్ని చదివిన

"లేటవుతోంది లక్ష్మి త్వరగాకానీ..' కృష్ణ.

'భగవాన్! ఏమిటిది? ఎందుకాయ సలా

## కవితావేశం

(32వ పేజీ తరువాయి)

ఊరుకో వాళ్ళు కట్నం ఎలా ఇవ్వరో నే చూస్తాను" అంటూ అడ్డుతగిలాడు నాన్న.

అప్పుడే బిక్కమొగమేసి అడిగేడు నాన్నని "అదేమిటి నాన్నా! పట్టుదలకి మరొకడి కెవరి కైనా ఇచ్చి చేస్తే..." అంటూ నాన్చాడు

"అప్పుడైనా కట్నం మరింత ఇచ్చుకో వల్సిందేగా. అప్పుడు చచ్చినట్లు మనదాళ్ళదగ్గి ఱ కొస్తాడు" అంటూ భరోసా యిచ్చాడు. కొంచెం సమాధానపడ్డాడు అప్పుడు వేణు. అయినా కొంచెం భయంగానే ఉంది. మామయ్య పట్టు దలకి కవిత కెక్కడన్నా మరో సంబంధం చూస్తా డేమోనని అనుకున్నంతా అయ్యింది.

దాదాపు ఏడ్చేస్తూ "బావా! నాన్న నాకు మరో సంబంధం చూసాడు. ఎవడో డాక్టరట. నా కిష్టం లేదు సిగ్గు విడిచి చెప్పవలసి వచ్చింది. అనుక చెబుతున్నా. నాకు నిన్ను తప్పించి మరొకర్ని చేసుకోవాలని లేనేలేదు" మొహానికి గుడ్డ అడ్డం పెట్టుకుని ఏడుస్తూంది వెక్కిళ్ళు పెడుతూ

గబాల్న లేచి కవితను దగ్గర తీసుకుని కళ్ళ నీళ్ళు తుడిచాడు.

ఛ.. ఊరుకో కవితా! నేనుండగా నిన్నొం కొకడి కిచ్చేట్లు చేస్తానా. చిన్నప్పటినుండి మనిద్దరం భార్యాభర్తలమని మనవాళ్ళు అను కుంటుండేవాళ్ళు కదా! నీ పెళ్ళి మరొకడితో ఎన్నడూ జరుగదు నే నుండగా......" అంటూ ఓదార్చుతున్నాడు.

'అందుకే బావా! నేను నరాసరి నీ దగ్గర కొచ్చేయడానికి సాహసించాను. నువ్వలా ఎన్నటికీ విడిగవివ్వవని నాకు తెలుసు. కాని...అప్పుడే ఏమైంది బావా! మీ నాన్నవాళ్ళు ఒప్పుకోవాలిగా మరి' మరొకసారి ఏడ్చేసింది. వేణు ఇంకొంచెం దగ్గరకి తీసుకున్నాడు కవితని. ఆమె వీపుమీద చెయ్యేసి నిమురుతూ. కొంచెం గంభీరంగా.

'మానాన్నకాదు. మీ నాన్నకాదు. ఎవ్వరూ ఒప్పుకోనవసరంలేదు. పెద్దవాళ్ళ పట్టుదలలకి చిన్నవాళ్ళ వలపులు సమసి పోనవసరంలేదు. ఇది మన స్వవిషయం. నీకూ నాకూ ఇష్టముంటే మరొకరి ప్రమేయమే లేకుండా మనకు కోర్టు దారి మనల్ని కలవడానికి. మనిద్దరం రిజిస్టర్ మేరేజ్ చేసుకుందాం ముందు మా నాన్న దగ్గరకే వెళదాం ఆశీర్వదించమని. ముందు ఒప్పుకోక పోయినా తరువాతైనా ఆదరిస్తాడని నమ్మకముంది. అలా చేస్తానా చేస్తాడు లేదా ఇంక ఆయనకి నాకు రాం రాం. మన కే మీ గడవదని భయం లేదుగా నా సంపాదన మనిద్దరికీ ఎక్కువెక్కువ" ఒక నిర్ణయాని కొచ్చేసేడు వేణు

కవితవైపు చూసేడు 'ఏమి టన్నట్లు. 'అలాగే' అంటూ తలూపింది చిన్నపిల్లలా సిగ్గుతో మొగ్గయిపోతూ

వంచుకున్న ముఖాన్ని చుబుకం పట్టి పైకెత్తి "అమ్మాయిగారికి సిగ్గు ఇప్పుడు గుర్తుకొచ్చింది గామోసు! ఇంత బరితెగించి వచ్చిన దానివి నీకు నా దగ్గరకూడ సిగ్గు ఎందుకు?" ఉడికిస్తున్నాడు మాటల్తో.

"అదేమిటి బావా! అలా చులకనగా మాట్లాడుతావు. నా స్థానంలోనె నువ్వుంటే ఏం చేసేవాడివో కొంచెం ఆలోచించు అయినా నాదే తప్పు. ఒప్పుకుంటున్నానుగా. చాల పొరపాటు చేసేను. ఊరకే అనలేదు 'వలచి వచ్చింది చులకనని' ఎవరికీ బరువు లేకుండా ఏ నుయ్యో గొయ్యో చూసుకొనుంటే హాయిగా ఉండేది." చిరుకోపాన్ని ప్రదర్శించింది బాధగా.

తత్తర పడ్డాడు వేణు "ఛఛ...అదేంమాటలు కవితా! నీ సాహసానికి ఏదో సరదాగా అంటే అంత సీరియస్‌గా తీసుకుంటావే. నేనుండగా నీకా ఖర్మేం పట్టిందంటా. నువ్వు చేసినపని నాతో పాటు అందరూ మెచ్చుకుంటారు. అలాచెయ్యక పోతే నేనేమైపోయేవాడినో! మొత్తం మీద స్త్రీలోకంలో ఒక విప్లవం లేవదీసిన ఆదర్శ వీర వనితవి" మరల మామూలు ధోరణి

"అదిగో! మరల హాస్యంగా మాట్లాడు తున్నావు" మూతి బిగించింది కొంచెం అలక వహిస్తూ

బిగించిన ఎర్రటి పెదాల వంక చూస్తూ "చిత్తం మేడమ్! నేటి వరకు ఇంకిలా మాట్లాడను అటు తరువాత..." మధ్యలోనే ఆగి పోయాడు

అప్పైన నేనలా మాట్లాడనియ్యను తెలిసిందా! ముందే చెబుతున్నా ఇవిలా చీటికిమాటికి హాస్యం పట్టిస్తే నేను మా... సారీ ఎక్కడికైనా వెళ్ళి పోతా"

"అయితే కవితా! నువ్విక మీ యింటికి వెళ్ళవా?!" కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు

"వచ్చినా వెళ్ళను నా ఇష్టానికి వ్యతిరేకంగా నడిచినవాళ్ళ మొహంకూడా చూడను, చూడ వల సిన అవసరం లేదు" నిక్కచ్చిగా అంది.

కొంచెం మోతాదు మించింది బావమీదున్న ప్రేమవల్ల. తనలో తాను 'ఛ...ఆవేశంలో పొర పాటుగా మాట్లాడాను' పశ్చాత్తాపపడింది.

* *

చిలకా గోరింకల్లా ఇంట్లో అడుగు పెట్టిన కొడుకుని అతని ప్రక్కన కవితని చూసి కొంచెం ఆశ్చర్యం పడ్డారు సుబంధామయ్యగారు, ఆయన భార్య పార్వతమ్మ 'చక్కని జంట, నూరేళ్ళు బిడ్డ పాపలతో వర్ధిల్లం'డని మనసులోనే దీవించ లేకుండా వుండలేకపోయారు.

విషయం తెలుసుకొనగోరి "ఇదేమిటిరా! చెప్పాపెట్టకుండా ఊడిపడారు బావామరదళ్ళు. ఏమిటి సంగతి?"

"ఏముంది. అనుకున్నంతా అయింది. మామయ్య అన్నంతపనిచెయ్యబోయాడు. అందుకే కవితని రిజిష్టర్ మారేజ్ చేసుకోవలసి వచ్చింది.

## విశృంఖలులు

—నెల్లుట్ల వేంకటేశ్వరరావ్

ఆశల ఆకాశంలో
మేఘంలేదు మెరుపులేదు
కోరికల కొత్తనారుకు
నీరులేదు ఎరువులేదు
ఆదర్శాల తల్లివేరుకు
బలంలేదు పదునులేదు
కలల చిగురుటాకులకు
రంగులేదు సొగసులేదు
గుండె గుడిసెల్లో,
దీపంలేదు వెలుగులేదు
కడుపు యిరుకుగదిలో
కూడులేదు రొట్టెలేదు
నరాలు పట్టుతప్పి,
నగారాలు మ్రోగిస్తున్నాయి
మెదడు బెదరువిడిచి
తిరుగుబాటు సాగిస్తున్నది
అగ్నిఝరులు పొంగినప్పుడు
ఎవడు గట్టువేయగలడు?
ఆగ్రహించు జనులకెవడు
అడ్డునిలచి బ్రతకగలడు?!

మీ ఆశీర్వాదం కోరకు వచ్చాం" కొంచెం ముఖా వంగానే అన్నాడు వేణు మరికొంచెం భయం తల్లిదండ్రులేమంటారో నని ఈ సాహసానికి.

ఏదో గుచ్చుకున్నట్లైంది ఆ వృద్ధ దంపతుల హృదయానికి 'ఒక్కగా నొక్క కొడుకు. పైగా లక్షలకి వారసుడు ఇదేమి ఖర్మం ఏదో దిక్కు లేని వాళ్ళలాగా?' కొడుకు యీ విధంగా చేస్తా డనుకుంటే అనాడామాట అనుండకపోను తను.

బాధ పైకి కనబడనీయకుండా గంభీరంగా "ఎవర్నడిగి చేసుకున్నారు పెండ్లి? పెండ్లి పెద్ద లెవరు?" మరికొంచెం కోపంకూడా మిళితం చేసి 'అప్పుడే అంత పెద్దవాడివయ్యావట్రా! మే మంతా ఏమయ్యా మనుకున్నావ్?" గద్దించాడు కొడుకుని.

తండ్రికి బాధ కలిగినట్లు గ్రహించాడు. "మీకు ఇష్టం వుండదేమోనని ఇలా చేసుకోవలసివచ్చింది నాన్నా! ఒకవేళ మేము తెలియక తప్పుచేస్తే క్షమించండి" బిక్కమొగ మేశాడు వేణు

అంత గంభీరత నీరుగారి పోయింది ఆయన హృదయం అర్ధమైంది. ప్రేమగా కొడుకును

దగ్గరకి తీసుకుంటూ "అదికాదు బాబూ! ఇలా రిజిష్టర్ మేరేజ్ చేసుకోవలసిన ఖర్మ నీకేమి పట్టింది నాయనా! మాతో ఒక్క మాటైనా గట్టిగా అంటే నీ ముచ్చటకంటే మాకు కావలసిందే ముంది, ఏదో మాట సామెత కన్నానుగాని. నా మాట సువ్వర్థం చేసుకోలేకపోయేవు. కవిత మన కన్ని విధాలా జోడైన పిల్ల. పైగా మేనరికం. నేనెలా వదులుకుంటా ననుకున్నావురా? అయితే వాళ్ళనాన్నపట్టు కొంచెం సడలించ ప్రయత్నించా డబ్బు విషయంలో. అంతేగాని కొడుక్కి అన్ని విధాలా నచ్చిన పిల్లని వద్దనే కఠినుణ్ణి కాదు నాయనా!"

ఈసారి వేణు చలించిపోయాడు. తన తొందర పాటుకి పశ్చాత్తాపపడ్డాడు. కవిత, వేణు ఇద్దరు వారి కాళ్ళకి నమస్కరించారు భార్యాభర్తలుగా. హృదయ పూర్వకంగా దీవించారు నూతన వధూ వరులను.

కవిత జరిగిన వృత్తాంతమంతా పూస గ్రుచ్చి నట్లు అత్తమామలకి వివరించింది.

* * *

"కవితా! కాలేజి టైమయింది. కాఫీ క్విక్" పది గంటలకి కాలేజి అయితే తొమ్మిది గంటలకే హడావుడి. కాలేజీ పంక్చువాలిటీ కాదు, కాఫీ రెస్ట్యులారిటీ.

గ్యాస్ స్టౌమీద పొగలు కక్కుతున్న వేడి వేడి కాఫీ దించి పక్కన బెట్టి అదే పనిగా ఆలోచిస్తూంది దీర్ఘంగా. నిన్న రేణుక అన్నమాట పదేపదే గింగురు మంటూంది కవిత చెవులో. మీ బావ కాబట్టి అమాయకంగా ఊరుకున్నాడు గాని మరొక డైతే పుట్టింటికి తరిమి మరీకట్నం తెప్పించేవాడు. అయినా ఇంతకీ నువ్వదృష్ట వంతురాలివి. నీ మీదున్న ప్రేమకొద్దీ ఏమీ అడక్కుండా ఊరుకున్నాడు.' అంటూ ఇంకా ఏదేదో చెప్పుకొచ్చింది ఇంటి సంగతులు.

చెల్లెలు భాను పెండ్లయింది. దానికి బావ వెళదామన్నా తనే వద్దంది. పోనీ ఏదైనా ప్రెజెంటేషన్ పంపుదామంటే దానికీ ససేమిరా వద్దన్నది. తనకి నిజంగా కోపం వచ్చింది. రేణుక ద్వారా తెలిసింది చెల్లెలు భానుకి ముప్పై వేల రూపాయలు కట్నం ఇస్తున్నారని. నిజంగా నాన్న ఎంత మోసం చేశాడు. తనకు కానీ కట్నం, పెళ్ళి ఖర్చు లేకుండా వదిలించుకుని, చెల్లికి అట్టహాసంగా వేలకు వేలు ఖర్చుపెట్టి పెండ్లి చేస్తున్నాడు. తను చాల పొరపాటు చేసింది, ఈ కిటుకు తనకు ముందే తెలియక. పైగా నాన్న చెబుతాడట పెండ్లిలో ఎవరితోనో. దాని బావ దాని అందానికి మురిసి పోయి కానీ కట్నం లేకుండా చేసుకున్నాడు' అని. కవిత హృదయం అట్టుడికినట్లు ఉడికి పోతూంది.

"ఆలాగే నాన్నా! ఇప్పుడు చూడు నీ పెద్ద కూతురు తడాఖా, నాకు మాత్రం ఎందుకివ్వరో కట్నంపేరిట డబ్బు నేనూ చూస్తాను. మరి ఇంత అన్యాయానికి పాల్పడతావని అనుకోలేదు నాన్నా! మేనరికమైనంత మాత్రాన కానీ ఖర్చు లేకుండా నాటక మాడుతావా! బావ అమాయకుడు కాదు. సహృదయుడు. పరుల సొమ్ము ఆశించని వాడు. మాటమీద నిలబడ గలిగేవాడు.

అయితే నేనెందుకొదులుకోవాలి నా సొమ్ముని. నేనేమి దిక్కులేనిదాననా, ఆస్తిపాస్తులు లేని దాననా? చెల్లెలేనా అంత పెట్టి పుట్టింది? అత్తయ్య, మామయ్య దైవసమానులు కాబట్టి మా యిద్దరికీ లోటు లేకుండా కాలుమీద కాలేసుకుని తింటానికి వీలుగా అమరుస్తున్నారు. లేక పోతే నేనేమై పోయేదాన్ని. నాకు జరిగిన అన్యాయానికి చూడు నాన్నా! ప్రతీకారం తీర్చుకుంటాను. నే నొస్తున్నాను. నా కట్నం డబ్బు నేనడిగినంత రడీగా వుంచు మర్యాదగా. అయినా నీ తలకు మించినంత అధికంగా ఏమీ అడగను. నువ్వు ప్రయోగించిన అస్త్రమే నీ మీద ఉపయోగిస్తాను చూడు....' తండ్రిమీద కారాలు మిరియాలు నూరుకుంటుంది కవిత.

"కవితా కాఫీ!" కొంచెం హెచ్చు స్థాయిలో వినిపించింది బావ కంఠం. ఉలిక్కిపడి ఆలోచననుండి తేరుకుంది కవిత. ఈ లోగా వేణు వంటగదిలోకి ప్రవేశించాడు.

"ఏమిటీ రోజు కవితగారు తదేకంగా ఆలోచిస్తున్నారు, సీరియస్‌గా ముఖం పెట్టి? మళ్ళీ ఏమైనా కవిత్వం మొదలు పెట్టాలా? దేనికైనా ప్లాటు ఆలోచిస్తున్నావా?" చిలిపిగా నవ్వుతూ అడిగేడు కవిత కందిన మొఖంవంక చూస్తూ. కవిత తడబడింది.

"అవును నిజమే. భలే ప్లాటు దొరికింది. సగంవరకు ఒక నాటకం అటు పైన మరొక నాటకం. దాంతో ముగింపు ఇంటరెస్టింగ్‌గా వుంటుంది. అంతా రాసిన తరువాత చదువుదురు గాని ముందు కాఫీ తీసుకోండి." అంది ప్రేమగా బావ ముఖంలోకి చూస్తూ.

నిదానంగా దగ్గరకొచ్చి టై సర్దుతూ గోముగా అడిగింది "బావా! ఒకటడుగుతాను చెబుతావా?"

"ఓ తప్పక చెబుతాను. ఒకటేమిటి వందడుగు. సంతృప్తిగా సమాధానం చెబుతాను, నా డ్యూటీయే అదిగా."

"అయితే మీకు మా అమ్మా నాన్నల మీద కోపంగా లేదూ?"

"అదేమిటి! వ్యవహారం మరల అమ్మా నాన్నల మీదకి మరలింది. బావ సన్నిది బోరు కొట్టిందా. లేక బావ కాలేజికి వెళుతుంటే బోరు కొడుతుందా. పోనీ దేవిగారి అజ్ఞ వుద్యోగానికి రాజీనామా ఇవ్వమంటారా? ఎప్పుడూ తమ కొలువులోనే ఉంటాము." నాటక ఫక్కీలో అన్నాడు.

"చాలెండి తమ కవిత్వం. నే నడిగిన దానికి సమాధానం చెప్పండి" రెట్టించింది కొంచెం విసుగుదల ప్రకటిస్తూ.

"అదేమిటి కవితా! నీకు నిజంగా వాళ్ళమీద మనసు మళ్ళితే నేనే స్వయంగా తీసుకెళ్ళి దిగ బెట్టి వస్తాను నిన్ను. ఏమంటావ్?"

"అబ్బ! అది కాదండి. చెప్పేది వినిపించుకోరు వాళ్ళమీద మీకు కోపం లేదా అని."

"లేదు. ఎందుకు కోపం!" కొంచెం గంభీరంగా మారింది మొహం.

"మరి నాకు చాలా కోపంగా ఉంది. అంతేకాదు వాళ్ళమీద ఇప్పుడిప్పుడే అసహ్యం కూడ వేస్తుంది." ఉన్న కోపమంతా వెళ్ళగక్కింది.

"ఎంత కంత కోపం కవితా! వాళ్ళేం చేశారని. అయితే ఒక్క విషయంలో మాత్రం నాకూ కొంచెం బాధగా ఉంది. నువ్వు ఇంట్లోనుండి వచ్చేసిన తరువాత మరల నిన్ను రమ్మనమని పిలువలేదు వాళ్ళు. అదే."

నిజంగా పిలువలేదు నాన్న. పెళ్ళి అయిన తరువాతన్నా ఇంటికి తీసుకు వెడతా డనుకుంది కవిత. కాని వాళ్ళ నాన్న నిజంగానే ఇంటినుండి వచ్చేసిన దానిలా వదిలేశాడు. తన ఊసే ఎత్తకుండా పైగా తన విషయంలో చాల ముభావం వ్యక్తపరుస్తున్నాడు.

"పోనీలెండి వాళ్ళు పిలవనవసరంలేదు. వాళ్ళపిలుపు మనకవసరంలేదు. ఒకందుకే నాకు ఒళ్ళుమండిపోతోంది. మనకన్యాయం జరిగిందంటే ముఖ్యంగా మీకు చాల అన్యాయం జరిగింది."

"ఏం జరిగిందేమిటి?"

"తరువాత చెబుతాను తాపీగా. అన్నట్లు మీకు గంటక్రితమే కాలేజి టైమయింది." అంటూ మాట మార్చేసింది.

గబాగబా టై మరొకసారి సర్దుకుని 'వస్తాను మరైతే' అంటూ పెళ్ళానికి వీడ్కోలుచెప్పి వెళ్ళి పోయాడు స్కూటర్ షెడ్ తేసి.

* * *

కాలేజినుండి వచ్చి స్కూటర్ స్టార్టుచేసి గబ గబా అడుగులువేసుకుంటూ వచ్చాడు. ఉత్సాహంగా. తాళంవేసి ఉన్న తలుపువంకచూసి గతుక్కుమన్నాడు. వెంటనే ఆలోచనలో పడ్డాడు. ఎక్కడికి వెళ్ళుంటుందబ్బా! తాళంవేసి మరీ వెళ్ళింది. ఈ చుట్టుప్రక్కల ఎవరూ ఫ్రెండ్స్ కూడ లేరే తనకి అంటూ తికమకలో మునిగితేలుతూంటే పక్కింటి ముసలావిడ తాళంచెవి పట్టుకొచ్చింది.

"ఇదిగో బాబూ! తాళంచెవి అమ్మాయిమ్మంది" అంటూ వణుకుతున్న చేతులతో అందించింది.

తాళం అందుకుంటూ "ఎక్కడికివెళ్ళిందీ మామ్మా!"

"ఏమో బాబూ! చెప్పలేదు నాకు. ఎక్కడికి వెళ్ళిందో, అయినా నీకు తెలియదా బాబూ ఎక్కడికి వెళ్ళుంటుందో!" కళ్ళింతచేసి అడిగింది.

నిజంగా తనకు తెలియదు. అయినా ఈ ముసలావిడ కెందుకు తనకి తెలియదని చెప్పడం, అసలే వారపత్రిక ఈమె. జరిగింది జరగందీ కూడవిమాత్రం కూ దొరికినా చిలవలు పలవలుగా ఊరంతా తెలిపేస్తుంది.

"అబ్బే తెలుసు మామ్మా! బహుశః వాళ్ళింటికి వెళ్ళుంటుంది. నాకు సెలవు దొరకలేదు అందుచేత తనొక్కత్తినే వెళ్ళమన్నాను. అయినా దగ్గరేగా. త్వరగానే వచ్చేస్తుందిలే." సర్ది

ప్పేసేడు.

"అట్టాగా బాబూ! సరేలే." అంటూ వెళ్ళిపోయింది.

మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. "ఎక్కడికి వెళ్లుంటుంది కవిత?" ఆలోచిస్తూనే తాళం తీసాడు. ఎదురుగా రౌండుటేబుల్ మీద పేపర్ వెయిట్ క్రింద లెటర్ ఒకటి ఎదురుచూస్తుంది. వెళ్ళి గబాల్న సోఫాలో కూలబడి లెటర్ చేతి కందుకున్నాడు. ఎందుకో కీడు శంకించి భయపడుతున్నాడు. వణుకుతున్న చేతులతో మనసు కొంచం కుదుటపర్చుకొని చదవటం మొదలు పెటాడు.

"ప్రియాతి ప్రియమైన బావకు,

నీకు విషయం చెబితే నన్ను వెళ్ళనివ్వవు. అందుచేత నీకు చెప్పకుండా వెళుతున్నందుకు అన్యథా భావించక నన్ను క్షమించు. నేను ఎక్కడికీ వెళ్ళడం లేదు, మాయింటికే వెళుతున్నాను. అయితే ఎలా వచ్చానో అలాగే వెళ్ళిపోయా ననుకొని కంగారుపడకు. ఉత్తరమంతా సౌమ్యంగా చదువు. విషయమంతా తేటతెల్లమౌతుంది. నీకు పెద్ద అనిపించకపోయినా మా వాళ్ళు నీకు అన్యాయం చేశారు బావా! తెలిసో, తెలియకో ముందాలోచనలేకో నేనుకూడ ఆ అన్యాయంలో పాలుపంచుకున్నాను. అందుకేయిప్పుడు న్యాయం కోసం మా యింటికి వెళ్ళిపోయాను. అదికూడా ఎలాగో తెలుసా! భర్తచే తరిమివేయబడిన భార్యగా! భయపడకు. నా బావ అలాంటి వాడు కాదని నాకుతెలుసు. అందుకే నిన్ను వెదుక్కుంటూ ఒంటరిగా రాగలిగాను అనాడు.

అయినా యిదంతా ఒక నాటకం డబ్బు కొరకు. 'డబ్బంటే ఎందుకురా దీనికింత పట్టుదల' అనుకోకు. లేనివాళ్ళు ఎలాగూ ఇవ్వలేరు. అన్నీ వుండి మా నాన్న నన్ను చిన్నచూపు చూసేడు. మీకెలాగున్నా నాకు మాత్రం చాల వెలితిగా వుంది. మరొక నాటకం కూడ చెబుతున్నాను. అది తెలిసిన తరువాత నన్ను మాత్రం తేలికగా అంచనా వెయ్యొద్దని నిన్ను కోరుతున్నాను. అదేమిటంటే నాకు వేరే సంబంధం చూడటం, అది వద్దని మారాం చెయ్యడం, ఇంటి దగ్గర పోట్లాడటం అంతా వట్టిదే. అయితే అప్పట్లో నా ఆలోచనను కేవలం నీ చుట్టూ పరిభ్రమించేవి. అందుచేతనే మానాన్న ఆడమన్న నాటకమంతా ఆడేశాను, నువ్వెక్కడ నాకు దక్కవోనని. నిజంగా నువ్వు నమ్మేవు. కేవలం నువ్వు కట్నం ఆశింకపోవడమే నిన్ను నమ్మేట్లు చేసింది. ఈ విషయం నీకు పెళ్లైనంత త్వరగా చెప్పేసి నీ చేత తిట్లో, దీవెనలో మరేమన్నానో పొందుదామనుకున్నా. కాని టైము కలిసిరాలేదు. కాని ఇప్పుడు మాత్రం నాకు చాల బాధగా వుంది. నన్నిలా వంపేసి, నా పెళ్ళి ఎలాగోలా అయిందనిపించి చెల్లి భానుకి ముప్పైవేల రూపాయల కట్నంతో వైభవంగా పెళ్ళి జరిపించేరు. కాబట్టి దీనినిబట్టి చూడు, నువ్వంటే ఎంత చులకనో మావాళ్ళకి. మేనల్లుడుగా కట్నమెందుకులే చచ్చినట్లు చేసుకుంటాడులే ఇష్టముంటే అనే పేరాశ. ఇప్పుడిప్పుడే నాకు నిజం, మానాన్న ఆడిన నాటకంలోని అంతరార్థం గోచరించింది. అందుకే మా నాన్న నాచేత ఏ నాటకం ఆడించాడో అదే నాటకంతో అయనదగ్గర డబ్బు రాబట్టుకోడానికి వెళుతున్నాను. ఈ విషయంలోకి నిన్ను బలవంతంగా లాగను. అయినా నీ ప్రమేయం లేకుండానే నీ మీద ఎవ్వరి మాటలు పడకుండాచే

# మీకు తెలుసా?

— భీమని సుబ్బారావు

1. ఆస్ట్రేలియాదేశపు కంగారూ చాలా పెద్దజంతువు కాని దానికి పుట్టేపిల్లలు ఒక్కొక్కటి 4 అం. మాత్రమే ఉంటాయి.

2. ఒప్పొజమ్ అనేజంతువు సాధారణ ఎలుకంత ఉంటుంది. దానికి పుట్టినపిల్లలు ఒకడజను ఒక చెంచాలో పట్టించవచ్చు.

3. ఎడారుల్లో కనుపించే ఎండమావులలో నీరువుండే స్థలాలను ఒంటె కనిపెట్టగలదు.

4. అలబట్రాస్‌పక్షి రోజుకు 250 మైళ్ళు ఎగరగలదు. దీని రెండు రెక్కల చివరలమధ్య దూరము 12 అడుగులు ఉంటుంది.

5. ఆర్కిటిక్‌టర్న్ అనేపక్షి వెలుతురుకోసం ఉత్తరధృవపు గ్రీన్‌ల్యాండ్ నుండి దక్షిణధృవానికి 25,000 మైళ్ళు ఎగురుతూ పోతుంది. చిత్రమేమంటే వీటికి పుట్టేపిల్లలుకూడా దారిచూపకుండా వాటంతటవే వెళ్ళగలవు.

6. గుడ్లగూబ ఎగిరేటప్పుడు ఇసుమంతైనా శబ్దము చేయదు. ఇది ఎలుకలను గోళ్ళతోసహా తినివేయగలదు.

7. అమెరికా జాతీయపుపక్షి అయిన గరుడపక్షి ఆకాశంలో దాడ్లు కొట్టి ఇతరపక్షుల ఆహారాన్ని తింటుంది.

8. ఫ్రిగేట్ అనేపక్షి నీటిపై నిలబడితే మునిగి చనిపోతుంది. కానీ దాని ఆహారం నీటిలోని చేపలు.

9. ఉత్తర అమెరికా సరస్సుల్లో ఉండే స్కూటర్ బాతులు ఆలిచిప్పలను, చిప్పలతోసహా తినివేయగలవు.

10. ఐరోపాప్రాంతానికి చెందిన ఈల్ చేపకు ఈతరాదు. 3 సం॥ తరువాత తీరానికిచేరి నేర్చుకొంటుంది.

11. జలగ దానికి రెండున్నరరెట్లు బరువుగల రక్తాన్ని త్రాగుతుంది ఆ రక్తంతో అది ఒక సంవత్సరం ఆహారంలేకుండా వుండగలదు.

# లైంగికత్వం

## డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి

లింగ మంటే సర్వసామాన్యంగా అందరికీ తెలిసిందే. దీన్ని పుట్టుకతోనే గుర్తుపట్టగలం. బిడ్డపుట్టడంతోనే ఆడబిడ్డో, మగబిడ్డో మనం నిర్ణయించగలం. ఆ బిడ్డలు పెరిగి, పెద్దయి, పెండ్లి చేసుకొని సంతానాన్ని కని, యాంత్రికంగా జీవయాత్ర చాలిస్తారు. కాని లైంగికత్వమంటే వారు అర్థంచేసుకుంటున్నారా?

జంతువులు విజ్ఞాన విహీనాలు. మానవులు చూచి విని అర్థంచేసుకొని నిర్ణయాలకు వస్తారు. కాని సామాన్య మానవుడు లైంగికత్వ మంటే అర్థం చేసుకుంటున్నాడా? నూటికి తొంభై పాళ్లు లేదనేదే సమాధానం.

జంతువులు సహజ జ్ఞానంతో (Instinct) ప్రవర్తిస్తాయి. మానవులు తాము సర్వజ్ఞుల మనుకుంటారు. వారు లైంగికత్వాన్ని అర్థం చేసుకొని వ్యవహరించినట్లయితే సంపూర్ణ మానవులు కాగలుగుతారు. అసలు లైంగికత్వమంటే ఏమిటో ముందు తెలుసుకోవాలి.

లైంగికత్వం ఒక విధంగా చూస్తే మానవుల్లోని సంఘీభావం లాంటిది. కుటుంబసభ్యు లందుండే అనురాగంలాంటిది. స్నేహితం లాంటిది. వ్యాపార భాగస్వాముల మధ్య వుండే బాంధవ్యం. క్లబ్ సభ్యుల మధ్య వుండే సంబంధం, ఒకే రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తుల మధ్య వుండే ఐక్యత - వీటన్నిటి లాంటిది లైంగికత్వం.

అయితే లైంగికత్వమూ యివీ ఒకటేనా? కాదు. చాల భేదాలున్నాయి శాస్త్ర విషయ పరిజ్ఞానంకోసం కొందరు శాస్త్రజ్ఞులు ఒకటి కావచ్చు. ధన సంపాదనకోసం కొందరు భాగస్వాములుగా చేరి వ్యాపారాన్ని నడపవచ్చు. దేశ రక్షణ దీక్షతో ప్రజలంతా ఒక త్రాటిమీద నడవవచ్చు. ఈ సంబంధ బాంధవ్యాలన్నీ తాత్కాలిక మైనవి. ఐతే లైంగికత్వం స్త్రీ పురుషుల వ్యక్తిత్వాలను పూర్తిగామారుస్తుంది. 'నీవునేను' అనేదాంద్వాన్ని. మనంగా ఐక్యం చేస్తుంది. మానవజాతికి వారి వారి శరీరాలు మనస్సులు ఆత్మలు ప్రధానమైనవి. లైంగికత్వం వాటినన్నిటిని కలిపి ముద్దగా చేస్తుంది. వివాహం కావడంతో లైంగికత్వం పరిపక్వాన్ని అదన్నాన్ని అందుకొంటుంది. పై అభిప్రాయాలు లైంగిక శాస్త్రజ్ఞులు వెలిబుచ్చినట్టివి.

మానసిక తత్వ శాస్త్రం ప్రకారం లైంగికత్వం అంటే ఎమిటి?

ప్రవర్తన. అనుబంధం అనేవి మానసిక శాస్త్రానికి పట్టుగొమ్మలాంటివి. ఆ రెండింటిలో కూడా ప్రవర్తన అతి ముఖ్యమైనది ఉదాహరణకు అయస్కాంతానికి యినుముపట్లగల ప్రవర్తనను తీసుకొందాం. అయస్కాంతం యినుమును అన్నివేళలా ఆకర్షిస్తుంది. కాని పాలు పిల్లిని ఆకలిగా ఉన్నప్పుడే ఆకర్షిస్తాయి. కడుపు నిండితే పిల్లి, పాలవైపు కూడా చూడదు. ఆ రెండింటిలో మొదటి ప్రవర్తన యాంత్రికం. రెండవది జీవధర్మ శాస్త్రబద్ధం. మానవుని మానసిక స్థితులైన కోపం, భయం. కోరిక, యిష్టం, తెలిసికోవడం, వాదించు కోవడం, - ఇవన్నీ అనుభవానికి సంబంధించిన విషయాలు. అనుభవాన్ని నిర్వచించడం కష్టం. కాని ఉదహరించగలం.

ప్రవర్తన, అనుభవం - వీటి సమ్మేళనమే ఉద్దేశాలు. కొన్ని ఉద్దేశాలు తరతరాల నుండి మానవునిలో గుప్తంగా వుంటాయి అవసరమైనప్పుడు వెలువడుతుంటాయి. వీటిని స్వాభావిక ఉద్దేశాలని అంటారు. అలవాట్ల వలన కొన్ని ఉద్దేశాలు మానవుడికి సంక్రమిస్తాయి. వీటిని సంపాదిత ఉద్దేశాలు అంటారు. సురక్షిత భావం అనేది సంపాదిత ఉద్దేశాల్లో ఒకటి ఈ ఉద్దేశం మానవులలో గర్భితమై అపాయానికి గురైనప్పుడు ప్రవర్తనద్వారా బహిర్గత మవుతుంది. అపాయం నుండి పరుగెత్తడం, దాక్కోవడం, ఆ సమయంలో ఉచిత రీతిగా తప్పించుకోవడం - ఈ విధంగా ప్రవర్తనలు మారుతూ వుంటాయి

ఈ స్వాభావిక ఉద్దేశాలకు కొన్ని గమ్యస్థానాలున్నాయి. అందుకని అవి మూడు రకాలుగా విభజించడం జరిగింది.

1. ఆత్మ ఉద్దేశాలు(Self)
2. జాతి ఉద్దేశాలు(National)
3. గుంపు ఉద్దేశాలు(Herd)

ఇందులో లైంగికత్వం జాతి ఉద్దేశంలోకి చేరుతుంది. సురక్షితభావం ఎలాగో ఆకలిఅలాగు. ఆకలి ఎలాగో లైంగికవాంఛ కూడా అలాగు:

### లైంగికత్వ వుద్దేశం

ఆడ - మగ రెండు జాతులు కలసికోవాలని ఒక గాఢమైన ఉద్రేకాన్ని పొందుతారు. ఈ ఉద్రేకం చిన్న వయస్సులో పైకి కానరాదు, యౌవనంలోనే కననడుతుంది. ఆకలికి ఆహారం సంపాదించడం ఎలాంటిదో, లైంగిక వాంఛ తీర్చుకోడానికి లైంగిక కలయిక అలాంటిదే. కాబట్టి లైంగిక వాంఛకూడా ఒకరకమైన ఆకలి లాంటిదె. చివరిదశలో ఈ ఉద్రేకం సహచరులను కలుపుతుంది. ఈ కలయిక ఆత్మసంతృప్తి కలిగించడమె కాక జీవశాస్త్రరీత్యా జాతిని పెంపొందిస్తుంది. జీవశాస్త్ర అభిప్రాయం అదే అయినప్పటికీ, సమాజంలో తగిన సహచరులను ఎన్నుకోవడానికి కూడా లైంగికత్వం సహాయ పడుతుంది.

### లైంగికోద్రేకం
### (Sexual impulse)

ఈ ఉద్రేకం సర్వసాధారణంగా ఉత్పన్నమయ్యేదే. ఆరోగ్యమైన యౌవనం, మానసిక నిర్మలత్వం, లైంగిక గ్రంథులు ఈ ఉద్రేకానికి చాలా అవసరం.

లైంగిక ఉద్రేకం తృప్తిపరచబడితే, కలిగే ఫలితాన్ని సుఖం అంటాము. ఇంకో విధంగా చెప్పాలంటే లైంగిక వాంఛను తీర్చుకున్నాక ఆ కలిగిన అనుభూతిని సుఖంఅంటాము.

గుండె కొట్టుకోవటం, ప్రేవులు కదలడం, జీవించడానికి అవసరం. అవి స్వేచ్ఛగా పని చేస్తాయి. కాని వాటివల్ల మనకు కలిగే సుఖం ఏమీలేదు. ఐతే లైంగిక సుఖం జీవించడానికి అవసరంలేక పోయినప్పటికి, దాని అవసరం ఎంతైనా ఉంది

మానవుణ్ణి మానసికంగా ఉత్తేజ పరచడానికి అన్నిటికన్నా మిన్న అయినది లైంగిక సుఖం. మానవ జీవశాస్త్రం దాని ధర్మాల ప్రకారం ప్రతి అవయవం దాని పనులను నిర్వహిస్తుంది. అలా నిర్వహించడానికి నిరోధం సంభవిస్తే కష్టాలు ప్రారంభమవుతాయి. అయితే లైంగికోద్రేకం కేవలం ఉద్రేకంగానే వుండదు. శరీరంలోని వివిధావయముల విధి నిర్వహణ ఒక ఎత్తు. లైంగికావయవాల విధి నిర్వహణ యింకొక ఎత్తు. మచ్చుకు స్త్రీలో కొన్ని అవయవాలు గర్భధారణ కోసం ఏర్పడ్డాయి. శారీరకంగా మాన

---

కార్యం సాధించుకొస్తాను. అప్పుడుగాని నా మనస్సుకి తృప్తివుండదు.

నవ్వుతున్నారుగదూ! నా ధన దాహానికి ఇది ధన దాహం కాదు. పట్టుదల. అవమానానికి ప్రతీకారం. నిన్ను చులకన పరచినందుకు ప్రాయశ్చిత్తం. మా నాన్న కూతురిగా మాత్రం ఒకటి చెప్పగలను. ఆయన యిప్పుడు నీచే తరిమివేయబడిన నాకు నువ్వడిగినంత, అంటే నేనిప్పుడడగదలచినంత డబ్బుతో నన్ను మీ దగ్గరికి తీసుకొస్తాడు. అలా తీసుకొచ్చేట్లు చేస్తాను. ఒకవేళ కాకపోతే ఏ నుయ్యో గొయ్యో (అయ్యబాబోయ్ నిన్ను వదిలిపెట్టే. అంతా బెదిరింపు) చూసుకుంటాను. అక్కడికి వచ్చిన తరువాత మిగిలిన నాటకంకూడా నేనే ఆడతాను నీవేమీ మాట్లాడనవసరం లేదు. అన్నట్లు నేను ఆ రోజు వంటింట్లో ఆలోచించానన్నానే. ప్లాటు యిదే. అంటే నేను నిన్ను వెదుక్కుంటూ వచ్చిన దగ్గర నుండి యిప్పుడు చెయ్యబోయే వరకు. కాబట్టి కథ కామెడీనే. కొంచెం ఓపికపట్టండి. వీలైనంత త్వరలో వచ్చేస్తాను.

ఇట్లు,
నీ ప్రియ కవిత.

'అమ్మయ్య! మరేమిటోఅనుకున్నాను. మొత్తం మీద యిదా నాటకం. సరే రా...నీ పని చెబుతా! మొత్తానికి ఆడదాని వనిపించుకొన్నావు. కథైతే బానే వుంది. కాని అంతా నాటకం.' చిన్నగా నవ్వుకున్నాడు. కవిత రచయిత్రే కాదు. యాక్టరు కూడ. తన ముందు తొలిరోజు ఏడవడం. కన్నీళ్లు [illegible] గుర్తొస్తుంటే నవ్వాగలేదు.

★

# ప్రేమించి పెళ్ళిచేసుకో

[44 వ పేజీ తరువాయి]

సంతకంచేయ్ దానిమీద" అన్నాడతను.

లక్ష్మి చెవులు వినడంమానేసి చాలాసేపయింది అతని భావం అర్థమయిందామెకి. రకరకాల ఆలోచనలతో... ఆవేదనతో ఆమెమనసు నలిగిపో సాగింది.

"లేటవుతోంది" తొందర పెడుతున్నాడు కృష్ణ

నేను చెయ్యను - చెయ్యలేను." అంటూ తన చేతిలోని కాగితాన్ని కసిగా ముక్కలు ముక్కలుగా చించేసి - గిరాటు వేసింది.

ఆమె చేసిన యీ పని కృష్ణకి ఎక్కడలేని కోపాన్ని కలిగించింది.

"ఏమిటిది ?" అరిచాడు బిగ్గరగా.

"మీరనుకున్నంత సులభంగా విడిపోదు మన బంధం" శూన్యంలోనికి చూస్తూ అంది లక్ష్మి. దాంతో కృష్ణకోపం తారస్థాయి నందుకుంది.

"పోనీ, ఆమె సంతకం చేయకపోతే మరో మార్గం ఆలోచించు" - అని అతని మనసు చెబుతున్నా - "నో, అదేంకుదదు. యేదేమయినా యిప్పుడామెచేత యీ సంతకం చేయించితీరాలి. లేకపోతే... అంతే" - అనే "మొండి పట్టుదల" అతనిని ఆలోచనారహితుడిని చేసింది. నిప్పులు కురిపిస్తున్న కండ్లతో కొరకొరా చూస్తూ గదిలోని కెళ్ళాడు.

లక్ష్మి హాల్లోనే నిలబడింది. ఆమె మనసు యేమీ ఆలోచించడం లేదు.

నిముషాలు దొరుతున్నాయి.

చాలసేపు గడిచాకా గదిలోనించొచ్చాడు కృష్ణ. ఇప్పుడు ఒక చేతిలో యిందాకటి మాదిరి కాగిత మొకటి వుంది - రెండో చేతిలో తళ తళ మెరుస్తున్న 'కైజారు' క్రూరంగా చూస్తూ వుంది. అది చూసి లక్ష్మి కంగారుపడింది. అయినా వెంటనే తమాయించుకుంది.

కృష్ణ ఆమె దగ్గరగావచ్చాడు.

లక్ష్మి కదలకుండా అలాగే చూస్తూ వుంది.

"చూశావ్‌గా ! ఇప్పుడయినా దీనిమీద సంతకం పెట్టు. ముందు మంచిగా చెబుతున్నా ... విను. లేదా..." కైజారును కదలించాడు.

లక్ష్మి నవ్వింది. నిర్లిప్తంగా నవ్వింది ... పిచ్చిగా నవ్వింది.

కృష్ణకి కోపం రెట్టింపయింది.

"యేమయినా సరే నే నా పంతం చేయను." మొండిగా, ఖచ్చితంగా అంది లక్ష్మి శూన్యంలోకి చూస్తూ.

"అయితే ప్రాణాలు పోగొట్టుకోడానికే సిద్ధపడుతున్నావన్న మాట !" కృష్ణ కోపంతో వణకుతున్నాడు.

లక్ష్మి మళ్ళీ నవ్వింది నిర్లక్ష్యంగా. "మీరు నన్నేంచేసినా సరే, నేను దానిమీద సంతకం చెయ్యను. చేసినా మిమ్మల్ని విడిచి నేను బ్రతకను. ఆ చావేదో, మీ చేతుల్లోనే జరిగితే యింక నాకు కావాల్సిందేంలేదు."

ఆమె మాటలేమీ వినిపించటంలేదతనికి.

"ఇంతకీ సంతకం చేయనంటావ్ !" మాటలు తడబడుతున్నా యతనికి. ఆమె అలాగే నిలబడి వుంది. ఆమె నిర్లక్ష్యం అతడిని రెచ్చగొడుతుంది

"లక్ష్మి !!!" గొంతు చించుకుని అరిచాడు బిగ్గరగా.

అతని చేతిలోని కైజారు సిద్ధంగా వుంది.

అయినా ఆమె చలించలేదు

"మళ్ళీ తెలుపుకున్నా..." హెచ్చరించాడు. ఆమె మళ్ళీ నవ్వింది హేళనగా.

కృష్ణ నిగ్రహశక్తిని పూర్తిగా కోల్పోయాడు. అతనిలోని రాక్షసత్వం పెల్లుబికింది.

"చా-వు-రా...ష...సీ !!" బిగ్గరగా అరుస్తూ కైజారుతో లక్ష్మి గుండెల్లో బలంగా, గట్టిగా పొడిచాడు కృష్ణ.

తృళ్ళిపడి లేచింది - లక్ష్మి — గదిలో దీపం వెలుగుతూ వుంది ఆ దీపంకాంతి లోగడ మీది ఫొటోలోని కృష్ణ నవ్వుతూ కనిపించాడు లక్ష్మికి.

"ఛీ ! పాడు కల !" - అని అంతవరకూ తాను కన్న "పీడ కల"ని తిట్టుకుని పైకిలేచింది లక్ష్మి - యిప్పుడు జరిగింది "కల" అయినందుకు ఎంతో సంతోషిస్తూ.

ఉదయం యేదో యింటర్‌వ్యూ అని చెప్పి వెళ్ళిన కృష్ణరాక కోసం ఆ రాత్రి ఎనిమిది గంటల దాకా ఎదురుచూచి అప్పుడప్పుడే అలా కాస్త మంచంమీద వాలింది —

అంతే అంతలోనే కల - పీడకల - పాడుకల

ప్రక్కింటి గోడ గడియారం తొమ్మిది గంటలు కొట్టింది.

కృష్ణ యింకా రాలేదేమిటని అనుకుంటూ - కూర్చుంది లక్ష్మి. యింతలో బయట తలుపు తట్టిన చప్పుడైతే గబగబా లేచి వెళ్ళి తలుపు గడియ తీసింది.

ఎదురుగా నవ్వుతూ కృష్ణ - రోజులా కాదు. యిప్పుడు కొత్తగా ... రోజుకంటే అందంగా, తృప్తిగా, నిండుగా నవ్వుతూ వున్నాడు కృష్ణ.

"లక్ష్మి ! ఉద్యోగం దొరికింది లక్ష్మి !! మనకి...మనకింక ఎటువంటి భయమూలేదు... లక్ష్మి !!!" అని అమితమైన సంతోషంతో గడప దాటి లోపలికి వెళ్ళకుండానే చెప్పాడు కృష్ణ లక్ష్మితో.

లోకంలో అంతా డబ్బు కక్కుర్తితో న్యాయాన్యాయాలను విస్మరించి. మోసంతో అన్యాయంగా యోగ్యత లేనివారిని వుద్యోగస్తుల్ని చేసి, యోగ్యతలు కలవారిని రోడ్ల పాలుచేసే "అధికారులే(?)" వుండరు - న్యాయం, అన్యాయం, యోగ్యత, అయోగ్యత, మంచీ. చెడులను గుర్తించి తగు న్యాయం చేకూర్చే వారుకూడా వుండకపోరు - యిటువంటి మహనీయులు యింకా వుండబట్టే యిప్పుడు ఏ విధమైన లంచమూ, ఎవరి సిఫార్సూ లేని కృష్ణకి వుద్యోగం లభ్యమయింది. లేకపోతే రికమండేషనూ, లంచం - యీ రెండింటిలో ఏదో ఒకటి (రెండూ వుంటే యింకా మంచిది) లేకుండా గవర్నమెంటు వుద్యోగం దొరకడమనేది యీ రోజుల్లో - "కలలోని కల" —

కృష్ణచెప్పేది వింటున్న లక్ష్మికి అంతా కల అనిపించింది కాస్సేపు. "నిజం... యిది నిజం." అని, తరవాత ఆనందంతో వుక్కిరిబిక్కిరి అయింది లక్ష్మి. అంతలో కృష్ణ "యీ శుభవార్త మన రావుగాడికి చెప్పివస్తా నుండు." అంటూ గబగబా వచ్చినంత వేగంగానూ మళ్ళీ వీధిలోనికి వెళ్ళాడు. అతను వెళ్ళినదిక్కుగా చూస్తూ అక్కడే నిలబడివుంది లక్ష్మి.

కృష్ణ అటు వెళ్ళగానే యిటువేపునుంచి అక్కడికి వచ్చాడు రావు - తనుకూడా 4.వ వ్యక్తిని


## ఏజంట్లు కావలెను

"ప్రగతి" సచిత్ర వార పత్రిక తమ స్వంత బాధ్యతలపై విక్రయించుటకు యీ క్రింది-చోట్ల ఏజంట్లు కావలెను.

- వినుకొండ
- సామర్లకోట
- ఆకివీడు
- పెదన
- మైదుకూరు
- వెంకటగిరి టౌన్
- ఊబలంక
- భట్టిప్రోలు
- లక్ష్సెట్ పేట
- ఆలేరు
- జనగాం
- గుణుపూర్ (ఒరిస్సా)
- జంషెడ్‌పూర్ (బీహార్)
- బెంగుళూరు

వివరములకు :

సర్క్యులేషన్ మేనేజర్,
"ప్రగతి" సచిత్ర వారపత్రిక,
పేట్రియట్‌హౌస్, విజయవాడ-4.